




పుత్తూరు పురవీధుల్లో ప్రదర్శన





తిరుపతిలో గురువారం కూటమి ప్రజాప్రతినిధులు, వైసిపి నేతల మధ్య టిటిడి గోశాల విషయమై మాటల యుద్ధం జరిగింది.. ఒకరికొకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ దాదాపు ఐదారు గంటల పాటు ఉద్రిక్త వాతావరణాన్ని తలపించేలా నిరసనలు తెలుపుకోవడం గమనార్హం.

గోవుల 'గోల' మానండి

టిటిడి ప్రతిష్టను దిగజార్చొద్దు

ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి



ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

'గోవుల సంరక్షణ పేరిట ఒకరిపై ఒకరు పోటాపోటీగా చేసుకుంటున్న విమర్శలను, సవాళ్లు, ప్రతి సవాళ్లు ఆపి వాస్తవాలను భక్తులకు, ప్రజలకు తెలియజేయాలని టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో కోరారు. అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీల మధ్య సాగుతున్న వివాదం టిటిడిని అప్రతిష్ట పాలు చేసేట్టుగా ఉందని, టీటీడీని నమ్ముకుని లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారన్న విచక్షణ మర్చిపోయి, తాము కూర్చున్న కొమ్మను తామే నరుక్కున్న చందంగా టీటీడీని తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం దారుణమని అన్నారు. తిరుపతి ప్రజలు జరుగుతున్న పరిణామాల పట్ల తీవ్ర వ్యతిరేక భావంతో ఉన్నారని పేర్కొన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై విచారణ జరిపించడం, లేదా తప్పుడు ఆరోపణలు అయితే చట్టబద్ధ చర్యలు తీసుకోవడం కాకుండా అధికార పార్టీ నాయకులే నానా యాగీ చేయటం, ఐదుగురు ఎమ్మెల్యేలు నేరుగా గోశాల వద్దకు రావడం, జన సమీకరణ చేయడం సమంజసంగా లేదని విమర్శించారు. టీటీడీలో భక్తులు, ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు అనేకం ఉన్నాయని, అలాంటి వాటిపై చర్చ జరపకుండా మూగజీవాలను అడ్డం పెట్టుకుని తమ రాజకీయ ప్రయోజనాలపై విమర్శలు చేసుకుంటూ ప్రజలలో పలుచనపడ్డారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని నిజానిజాలు వెల్లడించి, వివాదానికి ముగింపు పలకాలని పేర్కొన్నారు.

గోపాలకృష్ణాపురం గ్రామస్తులకు..

శ్మశానం ఎక్కడ...?

అక్రమ గ్రావెల్ రవాణాను అరికట్టాలి

సిపిఎం ర్యాలీ, ధర్నా



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

పుత్తూరు రూరల్ మండలం గోపాలకష్ణా పురం గ్రామస్తులకు శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని, అక్రమ గ్రావెల్ అరికట్టాలని, పెండింగ్ ఉన్న ఉపాధి కూలీలకు వెంటనే బకాయిలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ధర్మరాజుల ఆలయం నుంచి ర్యాలీగా విచ్చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీగా విచ్చేసి పుత్తూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చినా గోపాల కష్ణాపురం ఎస్టి కాలనీకి శ్మశానం ఏర్పాటు చేయలేకపోవడం సిగ్గుచేటని ఆరోపించారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలు విపరీతంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నా ఇక్కడున్న అధికారులు పట్టించుకోలేదని అన్నారు. స్థానిక ప్రజలు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం తగదని అన్నారు. రైతు సాగులో ఉన్న 35/2 సర్వే నంబరు 40 సంవత్సరాలు సాగులో ఉన్న భూమిని కొంతమంది భూస్వాములు అక్రమంగా పట్టా చేసుకున్నారని, దాన్ని రద్దు చేసి గోపాలకష్ణాపురం ఎస్టీలకు ఇవ్వాలని కోరారు. ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు మున్సిపాలిటీలో గాని, గ్రామాల్లో గాని శ్మశాన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఆక్రమణకు గురైన శ్మశానాలను కాపాడాలని డిమాండ్ చేశారు. పెత్తందారులకు కొమ్ముగాస్తూ పేదలకు రెండు సెంట్లు ఇవ్వాలంటే అధికారులు ముందుకు రావడం లేదన్నారు. దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య, సిపిఎం నాయకులు ఏ మునిరాజా, ఏ విజయ్, శ్రీనివాసులు, శివ, సర్పంచ్ వేలాయుధం, గ్రామస్తులు వెంకటరత్నం, రామచంద్రయ్య, ఆనందయ్య, కాంతారావు, అంజయ్య, బాలరాజు, గణేష్, రాగమ్మ, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, సుబ్బలక్ష్మమ్మ, భారతి, గుణ పాల్గొన్నారు.

బడికి 'బీగాలు'

విద్యార్థులతో తల్లిదండ్రుల ధర్నా

మా బడి మాకు కావాలని డిమాండ్

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ

'దగ్గరలోనే ఉండి విద్యాబోధన అందించే స్కూలును వదిలి, ఎక్కడో ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్లమాల పాఠశాలకు వెళ్లాల్సిన అవసరం ఏంటి' అని తల్లిదండ్రులు ధ్వజమెత్తారు. మండలంలోని కాటూరు ఎంపియుపి స్కూల్లో వారం రోజులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతకాలు పెట్టాలని తమను విసిగిస్తున్నారని వాపోయారు. గురువారం స్కూలు ప్రధాన గేటుకు బీగాలు వేసి విద్యార్థులతో సహా ధర్నా నిర్వహించారు. కాటూరు స్కూల్లో చదువుకుంటున్న 6, 7, 8 తరగతుల పిల్లలను పల్లమాల జిల్లా పరిషత్ హైస్కూల్లో కలపాలని చూస్తే చాలా ఇబ్బంది అవుతుందన్నారు. ప్రతిరోజూ ఐదు కిలోమీటర్లు బస్సుల్లో వెళ్లి రావాలన్నా, రోడ్డు దాటాలన్నా తమ పిల్లలు క్షేమంగా ఇంటికి వస్తారో రారో అన్న భయం తమలో ఉంటుందన్నారు. కాటూరు స్కూల్లోనే తమ పిల్లల చదువులను కొనసాగించాలన్నారు. తమ పాఠశాలను యుపి పాఠశాలగా ఉంచాలని, లేదంటే హైస్కూలుగా చేయాలని, అంతేగాని ప్రైమరీ పాఠశాలగా చేస్తే మాత్రం తాము సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మేకల. మురళి , గ్రామ ఉపసర్పంచ్ హేమచంద్ర రెడ్డి , కష్ణమూర్తి , ధనంజయులు , బతెయ్య , మురళి , మోద్దీన్ బాషా తల్లిదండ్రులు రమేష్, వెంకటేశ్వర్లు, ప్రశాంతి, సుజాత, మునెమ్మ, ఉమామహేశ్వరి, హారతి, శ్రీలేఖ, సుధాకర్, భాస్కర్, కుమార్, మాధవి, అనూష తదితరులు పాల్గొన్నారు.


విలీన పాఠశాలల్లో పిల్లల్ని చేర్చుకోవాలి : ఎంఇఒ

గురువారం విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒలు రవీంద్రనాథ్, ముని సుబ్రమణ్యం సమీక్ష నిర్వహించారు. విలీనం అయ్యే పాఠశాలల్లో 21-23 తేదీల్లో విద్యార్థులను చేర్చుకుని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఐదేళ్లు పైబడిన పిల్లల్ని హ్యాబిటేషన్ ప్రకారం సిఆర్‌పిల సహకారంతో పాఠశాలల్లో జాయిన్ చేసుకోవాలన్నారు. డ్రాపౌట్స్ ఎక్కడెక్కడ ఉన్నారో సిఆర్‌పిలు డబ్ల్యుఎస్ సహకారంతో పాఠశాలల్లో జాయిన్ చేసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను మోటివేట్ చేసి మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలన్నారు.





శ్రీసిటీ డైకిన్ ప్లాంట్ సందర్శన



ప్రజాశక్తి - వరదయ్యపాలెం

డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నౌవుమీ టకేనాక గురువారం శ్రీసిటీలోని డైకిన్ ఇండియా తయారీ కేంద్రాన్ని సందర్శించారు. డైకిన్ ఇండియా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.జె.జావా ఆయనకు ఆహ్వానం పలికారు. ప్లాంట్ పనితీరుపై సమీక్ష జరిపిన టకేనాక, ప్లాంట్ నిర్వహణ, సాంకేతిక నైపుణ్యం, దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళిక తదితర అంశాల పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా టకేనాక, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కొద్దిసేపు సమావేశమయ్యారు. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ ఎదుగుదలను రవీంద్ర సన్నారెడ్డి ఈ సందర్భంగా టకేనాకకు వివరించారు. ముఖ్యంగా ఆవిష్కరణలు, నైపుణ్యాభివద్ధి, ఉపాధి, సుస్థిరత ద్వారా ఈ ప్రాంతం యొక్క పారిశ్రామిక వద్ధికి డైకిన్ అందించిన గణనీయమైన సహకారాన్ని ఆయన ప్రశంసించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

తిరుపతి ఈస్ట్ సెక్షన్‌లో గల 33/11 కె.వి.ఆల్ ఫీడర్స్ మరమ్మతులు కారణంగా విద్యుత్ లైన్లను తొలగించుటకు, నిర్వహణకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదు. కొర్లగుంట, వినాయకనగర్, తుడరోడ్డు, తాతయ్యగుంట పరిసర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు డివిజన్ విద్యుత్ ఈఈ విన్నకోటి చంద్రశేఖర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు.

ఎస్వీయూలో అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు

తిరుపతి డెస్క్ : శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం అంతర్జాతీయ స్థాయి పరిశోధనలకు బాటలు వేసే అవకాశాన్ని అందిపుచ్చుకుంది. ప్రఖ్యాత అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ - పార్ట్నర్‌షిప్స్ ఫర్ అక్సిలరేటెడ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నేతత్వంలోని స్పోక్ సంస్థగా ఎంపిక అయింది. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థల మధ్య పరస్పర సహకార పరిశోధనను ప్రోత్సహించేందుకు ఈ హబ్-అండ్-స్పోక్ మోడల్ ను అమలులోకి తెచ్చిందని, దేశంలోని సుమారు 30 ప్రఖ్యాత సంస్థలు ఈ గ్రాంట్‌కు దరఖాస్తు చేయగా, వాటిలో మొత్తం ఏడు ప్రధాన హబ్ సంస్థలు ఎంపికయ్యాయని పేర్కొన్నారు. హైదరాబాదు విశ్వవిద్యాలయం హబ్‌గా ఎంపికైన నేపథ్యంలో మధుమేహం, ఫ్యాటి లివర్ వ్యాధి, డెంగ్యూ, మలేరియా, బరెస్టు కాన్సర్, బ్లడ్ కాన్సర్ వంటి ప్రధాన ఆరోగ్య సమస్యల పరిష్కారానికి పరిశోధనలు చేస్తుందని వారు అన్నారు.





ఆటో డ్రైవర్లకు రక్షణ కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

సంధ్య థియేటర్ ఎదురుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద గత 35 సంవత్సరాలుగా 32 మంది ఆటోడ్రైవర్లు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వీరిని కొంతమంది గూండాలు బెదిరింపులకు పాల్పడుతున్నారని సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం, వేణుగోపాల్, జయచంద్ర పేర్కొన్నారు. చింతలచేనుకు చెందిన దాము గౌరవాధ్యక్షులుగా ఉన్నారని, అయితే దాము ఆటో డ్రైవర్లను చిత్రహింసలకు గురిచేస్తూ డ్రైవర్లతో ఇళ్లు క్లీన్ చేయించడం, బాత్రూంలు శుభ్రం చేయించడం, ఎవరైనా అతని బంధువులు చనిపోతే పూలమాల, టపాసులు అన్నీ యూనియన్ డబ్బుల నుంచి ఖర్చు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. దాము ఇబ్బందులు తాళలేక సిఐటియు యూనియన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. అప్పటినుంచి కక్షగట్టి స్టాండ్ నుంచి గతంలో వెళ్లిపోయిన వాళ్లను పిలిపించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ముగ్గురు డ్రైవర్లను కొట్టి, ఆటోలను ధ్వంసం చేశారన్నారు. పోలీసుల దృష్టికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు సమస్య తీసుకెళ్లినా పరిష్కరించలేదన్నారు. దాము, అతని అనుచరుల నుంచి ఆటోడ్రైవర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

వర్మ నర్సింగ్ కాలేజీ పర్మిషన్ రద్దు చేయాలి : ఎఐఎస్ఎఫ్

తిరుపతి డెస్క్ : తిరుపతి లీలామహల్ ఎర్రమిట్టలోని వర్మ నర్సింగ్ కళాశాలలో అర్ధరాత్రి ఛైర్మన్ అమ్మాయిల హాస్టల్లోకి వెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడని,గట్టిగా అరవడంతో తోటి విద్యార్థులు అక్కడకు రాగా గదమాయించి వెళ్లిపోయాడని, కళాశాల అనుమతి రద్దు చేయాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా ఇలాగే వ్యవహరిస్తున్నారని, కనీసం అమ్మాయిల హాస్టల్లో లేడీ వార్డెన్‌గానీ, ప్రిన్సిపాల్ గానీ లేకపోవడం దారుణమన్నారు. అలిపిరి సిఐ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉదయ్‌కుమార్, సుబ్బు, సురేష్ పాల్గొన్నారు.

'ఫాతిమ'కు బిఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్



శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఇంగ్లీష్ విభాగంలో ఆచార్య సుమకిరణ్ పర్యవేక్షణలో పిహెచ్‌డి చేసి, నారాయణ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ షేక్ ఫాతిమ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. సాహిత్యం, విద్య, సామాజిక సేవా రంగాల్లో కృషి చేసిన వారిని ఈ అవార్డు వరిస్తుంది. గుంటూరు ఆంధ్ర క్రిష్టియన్ కళాశాల ప్రాంగణంలో దక్షిణ ప్రైవేట్ అధ్యాపకులు నిర్వహించిన సభలో గుంటూరు జిల్లా ఎంఎల్‌ఎలు మహ్మద్ నాసిర్ అహ్మద్, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్, కన్నా మాస్టారు, కాటూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంఎల్‌ఎసి కెఎస్ లక్ష్మణరావు, డాక్టర్ నాగయ్య ఆధ్వర్యంలో ప్రదానం చేశారు.

కరువు రాయితీపై అన్నదాతల ఆశలు

- నివేదికలతో సరి నష్టపరిహారం ఏది..?
- కరువు మండలాల్లో రైతుల ఎదురుచూపులు
- 16 మండలాల్లో ఎండిన 9068.88 ఎకరాలు
- అంచనా వ్యయం రూ.1,542 లక్షలు



రైతులతో మాట్లాడుతున్న కేంద్ర కరువు బృందం (ఫైల్ ఫోటో)

ఖరీఫ్ పంట నష్టపరిహారం కోసం జిల్లాలోని కరువు మండలాల రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుల సంతోషం అడియాసలయ్యాయి. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడకపోవడంతో కనీసం ఖర్చుపెట్టిన దిగుబడి కూడా రైతుల చేతికి అందని పరిస్థితి నెలకొంది.

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు జిల్లాలోని 31 మండలాల్లో 16 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. ఈ సంవత్సరంలో ఖరీఫ్ పంట వేసి నష్టపోయిన రైతుల జాబితాను వ్యవసాయ శాఖ అధికారుల సేకరించారు. జిల్లాలో 16 మండలాల్లో 24,342 మంది రైతులను గుర్తించారు. 9068.88 ఎకరాల్లో పంట నష్టం వాటిలిందని వ్యవసాయ అధికారులు గుర్తించారు. జిల్లా వ్యవసాయ అధికారులు రూ.1542 లక్షల నష్టపరిహారం అంచనా తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలు నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు ఎలాంటి నిధులను మంజూరు చేయలేదు. దీంతో రైతులు చేసిన అప్పులు తీర్చలేక, ప్రభుత్వ సాయం అందక దిక్కుతోచన స్థితిలోనే ఉండిపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు పంట నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

వేరుశనగకు పెట్టి పెట్టుబడి కూడా రాలేదు..

- చిట్టిబాబు, యాదమరి మండలం



గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంట వేసాము. వేరుశెనగ పంట విత్తేందుకు, పొలం దున్నడానికి, విత్తనాలు విత్తడానికి, పొలంలో కలుపు తీయడం, వేరుశనగను ఒబిడి చేయటం ఇవన్నీ కలుపుకుంటే ఎకరాకు రూ.25వేలు వరకు ఖర్చు అయ్యింది. అయితే గత సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడకపోవడంతో వేరుశనగ పంట పొలంలోనే నీరు లేక ఎండిపోయి చేతికందలేదు. ఎకరాకు రూ.15 మూటలు రావలసిన వేరుశనగ అంతంత మాత్రంగా కేవలం మూడు మూటలు మాత్రమే వచ్చింది. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో అప్పులు మిగిలి తీవ్రంగా నష్టపోయాం.

ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

- తంగమణి, కోనాపల్లి గ్రామం



వేరుశనగ పంటలో ప్రత్యామ్నాయ పంటగా వేసిన కందులు పంట అయినా చేతికొస్తుందని ఆశించాం. వర్షాల లేకపోవడం వల్ల పొలాల్లో కంది గింజలన్నీ పుచ్చులుగా ఉండిపోయాయి. ఇటు వేరుశనగ కిందకు పంట కూడా చేతికి రాకుండా నష్టపోయాం. పంట సాగుకు రూ.20 వేలు అప్పు ఖర్చు పెట్టాం. వెయ్యిరూపాయలు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం నష్ట పరిహారం మిర్చి ఆదుకోవాలి.

కరువు అంచనా నివేదికలు పంపించాం..

- జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ



- కరువు అంచనా నివేదికలను ప్రభుత్వం దృష్టికి పంపించాం. నష్టపరిహారం వచ్చిన వెంటనే రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటాం.





మండలంలో ఎండిపోయిన వేరుశనగ పంట (ఫైల్ ఫోటో)

కానిస్టేబుల్ సునీతపై చర్యలు తీసుకోవాలి : ఐద్వా

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్



పోలీసులు కొట్టిన దెబ్బల ఫోటోలను చూపుతున్న ఐద్వా కార్యదర్శి సాయిలక్ష్మి

ఓ భూ క్రయవిక్రయాల్లో కమిషన్ కోసం ఆశపడి ముందుండిన మహిళను తిరుచానూరు పోలీసులు చిత్రహింసలు పెడుతూ తమకు అనుకూలంగా వాంగ్మూలం ఇవ్వాలని వేధించడం ఎంతవరకు సమంజసమని ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి ప్రశ్నించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో బాధిత మహిళ హేమలత, భూమి కొనుగోలు చేసిన యజమాని సావిత్రమ్మతో కలిసి సాయి లక్ష్మీ మాట్లాడారు. మంగళం గ్రామపంచాయతీ కష్ణవేణి యాదవ్ కాలనీలో రిటైర్డ్ ఎస్సై వెంకటరమణ కుమారుడు గంగాధరం వాళ్లకి సంబంధించిన రెండు ఇళ్లను అదే కాలనీకి చెందిన సావిత్రమ్మకు ఒక ఇల్లు 21 లక్షలకు, మరో ఇల్లు 24 లక్షలకు విక్రయ పత్రం ద్వారా విక్రయించారన్నారు. అయితే తమ కుమారుడుని మోసం చేసి ఇల్లు రాయించుకున్నారని తనకున్న పలుకుబడితో అక్కడి స్థానిక వార్డు మెంబర్ ప్రమేయంతో తిరుచానూరు పోలీస్ స్టేషన్ కు కమిషన్ కోసం ఆశపడ్డ హేమలతను రోడ్డులో నడుచుకొని వెళ్తుండగా పోలీసులు దౌర్జన్యంగా జీపులు తీసుకెళ్లి ఇష్టానుసారంగా కొట్టి, చిత్రహింసలకు గురి చేశారన్నారు. ఎస్సై సాయినాథ్ చౌదరి, మహిళా కానిస్టేబుల్ సునీత మహిళా అనే కనికరం లేకుండా బట్టలూడదీసి కొట్టడం మానవత్వానికి మచ్చ తెచ్చే అంశం అన్నారు. మహిళని ఇంత దారుణంగా చిత్రహింసలు పెట్టిన సాయినాథ్ చౌదరిని, కానిస్టేబుల్ సునీతలపై రాష్ట్ర మహిళా కమిషన్ కు, మానవ హక్కుల సంఘానికి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయంతి, నాగమ్మ, సుజాత, లత పాల్గొన్నారు.

పారిశుద్ధ్య లోపం





రోడ్డు చెత్తతో నిండి, అసలు మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది ఉన్నారా..? లేరా అనిపిస్తుంది. పారిశుధ్య లోపంతో దోమల చేరి రోగాలు వస్తున్నాయి. పలుసార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేక పోయింది.

- మురళి, రెడ్డిగుంట కాలనీ

చెత్తకుండీ నుండి గత పది రోజులుగా ఎత్తకపోవడంతో రోడ్డుపై చెత్త చేరిపోతోంది. వాసనకు తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నాం. మున్సిపల్ శాఖ అధికారులు కాలయాపన చేస్తున్నారు.

- బాబు, షాపు స్ట్రీట్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక రెడ్డిగుంట కాలనీలో పారిశుద్ధ్యం లోపంతో ఎక్కడి పడిన చెత్త అక్కడే ఉండి కుళ్ళు వాసనతో ముక్కులు మూసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అంతేకాక, రోడ్డుపై గుంతలు ఉండడంతో వర్షం నీరు, అలాగే మురికి నీరు నిండి దోమలు చేరుతున్నాయి. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఎక్కడి నీళ్లు అక్కడే నిలబడి మురికి నీళ్లు మయమయి దోమలు వృద్ధి విపరీతమైంది. అక్కడే కాకుండా స్థానిక షాప్ స్టేషన్‌లో కూడా చెత్త కుండీ నిండి రోడ్డుపై పొర్లుతోంది. అక్కడ కూడా గత పది రోజులుగా చెత్త ఎత్తకపోవడంతో చెత్త కుళ్ళి దుర్వాసన వెదజల్లుతోంది. వాహనదారులు ముక్కులు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొన్నాయి. పలుసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి రెడ్డిగుంట కాలనీలో, అలాగే షాపు స్ట్రీట్ ఎక్స్‌టెన్షన్లో చెత్త తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. లేని పక్షంలో వార్డు ప్రజలు మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపడుతామని హెచ్చరించారు.

సచివాలయ నిర్మాణం పూర్తి చేయరా..?



ప్రజాశక్తి - బాలాయపల్లి : నాయుడు చెరువు కండ్రిగ పంచాయతీ, హస్త కావేరిలో సచివాలయ నిర్మాణం సగం లో ఆగిపోయింది. ఆ నిర్మాణ ప్రాంగణం ముళ్లపొదలతో అశుభ్రంగా మారింది. నిర్మాణం ఆగిపోయి చాలా కాలమైనప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు. అధికారులు, నాయకులు స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎన్.ఎం.యు ఏ నాయకులు కోరారు. గురువారం గూడూరు, ఆర్టీసీ డిపో వద్ద ఎన్.ఎం.యు.ఏ నాయకులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1/19 సర్క్యులర్‌ను అమలు చేయాలన్నారు. ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. మహిళలకు అవసరమైనప్పుడు సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అసిస్టెంట్ సెక్రటరీ అన్వర్, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య , గ్యారేజ్ సెక్రటరీ ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, రమేష్, వీరయ్య, శేఖర్, సందాని, సుధాకర్, ఏడుకొండలు పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై గ్రామ సభ



ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని చెన్నాయగుంటలో చేపట్టనున్న భూముల రీ సర్వేపై గురువారం తహశీల్దార్ శ్రీదేవి, సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెన్నాయగుంటలో 686.28 ఎకరాల భూమి ఉందని, ఇందులో 93 ఖాతాలకు గాను ప్రభుత్వ భూమి 214.53 ఎకరాలు, పట్టా భూమి 471.75 ఎకరాలు ఉన్నట్లు వివరించారు. క్షేత్ర స్థాయిలో భూములను సర్వే సిబ్బంది పరిశీలించి, సమస్యలను పరిష్కరిస్తారని వెల్లడించారు. భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ డీటీ చంద్రబాలనాయుడు, ఆర్ఐ నల్లయ్య, సర్వేయర్ రాజకుమార్‌లు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి



ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: మండలంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సిహెచ్ఓ 'హెచ్చరిస్తూనే' భాగంగా గురువారం మండల ఆరోగ్య కేంద్రం పరిధిలో సిహెచ్ఓలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యం మందిర్‌లో పనిచేస్తున్న సిబ్బందిని వెంటనే ఈపీఎఫ్ పునరుద్ధరణ, పెండింగ్ ఇన్సెంటివ్స్,ఉద్యోగాలు క్రమబద్ధీకరణ లాంటి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

రేపు బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ క్యాంపు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: కస్టమర్ సర్వీస్ మాసం సందర్భంగా శనివారం తిరుపతిలోని, బిఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో కస్టమర్ సర్వీస్ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో వినియోగదారులు తమ ఫిర్యాదులు, సేవా సంబంధిత సమస్యలను నమోదు చేసుకోవచ్చని డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. వెంకోబారావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వీటిని సంబంధిత అధికారులు అక్కడికక్కడే పరిష్కరిస్తారని తెలిపారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: తిరుపతి జిల్లా, సత్యవేడు ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా సీనియర్ పాత్రికేయులు రామచంద్రయ్య ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో సభ్యుల సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా సోమసుందరం, గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా సీనియర్ పాత్రికేయులు రవి, ప్రధాన కార్యదర్శిగా నళినీకాంత్, సహాయ కార్యదర్శిగా అనిల్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆప్కాస్‌ను కొనసాగించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆప్కాస్‌ను కొనసాగించాలని సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. గూడూరులో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గూడూరు మున్సిపల్ కార్యాలయం ముందు ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యూటి దీర్ఘ కాలపు సమస్యల పరిష్కారం, ప్రతి పబ్లిక్ హాలిడేస్‌కి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం దారా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆప్కాస్ రద్దు ఆలోచన విరమించుకోవాలన్నారు. సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు వేకువ జామున 5 గంటల నుంచి విధుల్లోకి వెళ్లి పనులు చేస్తున్నా కమిషనర్ వారిపట్ల దురుసుగా ప్రవర్తించడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షులు బి.రమేష్, కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.వెంకటరమణ, బి.మురళి, డి.మణెమ్మ, ఎం.సంపూర్ణమ్మ, బీ.పెంచలమ్మ, గూడూరు సి.పి.ఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి. శివకుమార్, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, బి.నారాయణ శ్రీనివాసులు, ఎస్.కె మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

'మేడే' ను విజయవంతం చేయండి.. గూడూరు, సి.ఐ.టి.యు కార్యాలయంలో సి.ఐ.టి.యు,



సి.పి.ఎం పార్టీ, కె.వి.పి.ఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య అధ్యక్షతన గురువారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాబోవు మేడే విజయవంతం చేయాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలతో అంటకాగుతున్న బిజెపి నిరంకుశ విధానాలకు నిరసనగా మే 20వ తేదీన భారతదేశంలోని అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, కలిసి నిర్వహిస్తున్న దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, మున్సిపల్ సంఘం కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పర్మినెంట్ కార్మికుల డిమాండ్స్ సాధన కోసం, సమ్మె కాలం ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు, పర్మినెంట్ కార్మికులు డైలీ వేజెస్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వి.పెంచలయ్య, యూనియన్ నాయకులు గోపాల్, సుబ్రహ్మణ్యం, వణి, రమణయ్య, కిష్టమ్మ , సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు తక్షణ సాయం



ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: పేరడంలో గుర్తు తెలియని వ్యక్తులు పెట్టిన నిప్పుకు ఇండ్లను పోగొట్టుకున్న గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం అందించే తక్షణ సహాయాన్ని స్థానిక శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా అందజేశారు. సత్యవేడు మండలం పేరడం గ్రామంలో ఇటీవల అమ్ములు, రమణమ్మ అనే గిరిజన కుటుంబాల పూరిండ్లకు గుర్తుతెలియని వ్యక్తులు పెట్టిన నిప్పుతో వారి ఇండ్లు కాలిపోయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం వెంటనే స్పందించి ప్రభుత్వం అందించే తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి 20 కేజీల బియ్యం, 5000 రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో పేదలు ఉంటున్న ఇళ్ళ స్థలాలను క్రమ బద్ధీకరించేందుకు జీవో నెంబర్ 30 విడుదల చేశామన్నారు. ఈ మేరకు గ్రామంలోని గిరిజన కాలనీలో ఉంటున్న గిరిజనులందరికీ పట్టాలిచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రక్రియను త్వరిత గతిన చేపట్టాలని తహసీల్దార్ రాజశేఖర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలో ప్రతి ఎస్సీ, ఎస్టీ కాలనీలలోని వీధులను సిమెంట్ రోడ్లుగా మార్చడమే తమ లక్ష్యమని, త్వరలో ఉపాధి హామీ నిధుల ద్వారా దశలవారీగా నిర్మించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్చార్జి తాసిల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై రామస్వామి, లోకనాథరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పరమశివం, బాల, గణేష్, రమణ, ఆంబాకం సర్పంచ్ సంగీత, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్ధన్ మండల అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



మహిళా సమావేశంలో ప్రసంగిస్తున్న పులివర్తి సుధా రెడ్డి

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి) మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలపటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి మండలంలోని కొటాల, దొర్నగంబాల పంచాయతీలో ఆమె గురువారం మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, పంచాయతీలలో ఉన్న ఇతర సమస్యలను తెలుసుకుంటూ, మహిళల పొదుపు సంఘాలతో వారు ఏ విధంగా ఆర్థికంగా ఎదగవచ్చునో తెలియజేస్తూ కొటాల, దొర్నగంబాల పంచాయతీలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖాముఖి కార్యక్రమానికి వచ్చిన పులివర్తి సుధా రెడ్డికి పంచాయతీ లోని కూటమి ప్రభుత్వం నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. మహిళలను పులివర్తి సుధా రెడ్డి పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు.అనంతరం పంచాయతీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ల ముందు చూపుతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కుటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. నియోజక వర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి కింద ఉచిత టైలరింగ్ ,స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు, మరెన్నో గొప్ప అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. అనంతరం పంచాయతీలలోని డ్రైనేజ్, వాటర్ ట్యాంక్, ఇంటి పట్టాలు, సీసీ రోడ్, ఇతర సమస్యలను మహిళలు పులివర్తి సుధా రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అమెరికా మంత్రిగా చంద్రగిరి వాసి



ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి) చంద్రగిరిలోని టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షులు లంకెళ్ళ లలిత, శ్రీరాముల కుమారుడు లంకెళ్ళ బద్రి అమెరికాలోని విస్కాన్ సిన్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో మాడిసన్ డిస్ట్రిక్ట్ -7లో ఆల్డర్ (యంయల్ఏ)గా 58 శాతానికి పైగా ఓట్లతో విజయం సాధించారు. మంగళవారం రాత్రి ఇస్కాన్సిన్ రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 25 సంవత్సరాలుగా అమెరికాలో ఉంటూ అక్కడే రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. మాడిసన్ డిస్ట్రిక్ట్ స్థిరత్వ కమిటీలోను, మాడిసన్ మెట్రోపాలిటీన్ సేవేజ్ డిస్ట్రిక్ట్ కమిషనర్‌గా స్థానం పొందారు. ఈ సందర్భంగా బద్రి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు అమెరికాలో ఘనవిజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమెరికా భారత దేశాల మధ్య మెరుగైన సంబంధాల కోసం తమ కుమారుడు శక్తివంతం లేకుండా కృషి చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రగిరిలో పుట్టి పెరిగి ఉన్నత దేశమైన అమెరికాలో గొప్ప విజయం సాధించి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం తమకంతా ఎంతో గర్వకారణగా ఉందని స్థానికులు అన్నారు.

అప్రిలియా టుయోనో 457 బైక్ ఆవిష్కరణ



ప్రజాశక్తి - తిరుపతి డెస్క్ : కొత్త అప్రిలియా టుయోనో బైక్‌ను గురువారం తిరుపతిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారు. తిరుపతిలోనినికి మోటార్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అప్రిలియా టుయోనో 457, వెస్పా కాలా టెక్‌లను తిరుపతి జిల్లా రవాణా అధికారి మురళీ మోహన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పియాజియో రీజినల్ మేనేజర్ క్రాంతి కుమార్, డీలర్ నాగభూషణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డొమెస్టిక్ 2డబ్ల్యూ బిజినెస్ పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశి మాట్లాడుతూ అప్రిలియా ఆర్ ఎస్ 457 విడుదల చేసిన ఒక సంవత్సరం తర్వాత, తిరుపతిలో కూడా ఇప్పుడు విడుదల చేయటం పట్ల సంతోషంగా ఉన్నామని తెలిపారు. ఈ బైక్‌లకు మంచి ఆదరణ ఉంటుదని ఆశిస్తున్నామన్నారు. తమ ఉత్పత్తులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన





ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రమాదాన్ని అరికట్టేందుకు విద్యార్థులకు అవగాహన అవసరమని పుత్తూరు అగ్నిమాపక అధికారి నేతాజీ తెలిపారు. పుత్తూరు పట్టణంలో వేదవ్యాసా విద్యానికేతన్ స్కూల్‌లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు ఇంట్లో గ్యాస్ పొయ్యి వద్ద అగ్ని ప్రమాదం తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రయోగాత్మకంగా చూపించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఒ వి.శివయ్య, సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్వాడ



ప్రజాశక్తి -కోట : కోట మండలం, చెందోడు, అంగన్వాడి స్కూల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని అంగన్వాడి సిడిపిఓ మునికుమారి ఆదేశాల మేరకు, అంగన్వాడి టీచర్ కోమది ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో అందే పోషక విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, రూప, భారతి, బాలింతలు, గర్భిణీలు, అంగనవాడి పిల్లలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్ భవనానికి తలుపు విరాళం

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: రెడ్‌క్రాస్ సొసైటీ, జెసిఐలచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తలుపు విరాళంగా అందజేశారు. గురువారం గంగాధర నెల్లూరు మండల పరిధిలో వెజ్జుపల్లి గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనానికి పాతబడిన తలుపు తీయించి నూతన ఇనుము తలుపును జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్, చిత్తూరు గోల్డ్ అధ్యక్షులు ఎంవి.శ్రీధర్ రెడ్డి ఆర్థిక సహాయంతో రెడ్ క్రాస్ మండల చైర్మన్ పాపిరెడ్డి చొరవతో ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే సబ్ సెంటర్‌లో తాగునీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ గంగాధర నెల్లూరు మండల చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా ప్రజాప్రయోజన కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ హరిప్రసాద్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి ఆర్ సహదేవ నాయుడు, జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి, కుమార్ బాబు, ఏ ఎన్ ఎం ఈశ్వరి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సభ్యుల డబ్బు రూ.11లక్షలు స్వాహా

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలో వెలుగు గ్రూపుల సభ్యుల నగదు రూ.11 లక్షలు స్వాహా అయిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానిక ఏపిఎం, సిసి, సిఆర్పిలు ఏడు నెలలకు ముందే లెక్క తేల్చారు. అయితే వారిపై చర్యలు తీసుకోకుండా మూడు నెలల వ్యవధిలో కట్టించేలా నిర్ణయించారు. సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కడపనత్తం పంచాయతీ పరిధిలోని ఓ గ్రూప్ సభ్యులకు చెందిన నగదును ప్రతినెలా ఓ ఆశా వర్కర్ బ్యాంకులో జమ చేస్తానంటూ స్వాహా చేసింది. బ్యాంకు వారు అప్పు జమ కాలేదని అధికారులకు తెలపడంతో విషయం బయటకు వచ్చింది. దీంతో సంబంధిత ఆశా వర్కర్ మూడునెల్లల్లో కాజేసిన నగుదు కట్టాలని అధికారులు నిర్ణయించారు. అయితే గడువు ఇచ్చి నాలుగు నెలలు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు డబ్బు చెల్లించలేదు. అడుగుతుంటే సమాధానం చెప్పడం లేదంటూ గ్రూపు సభ్యులు ఏపీవో దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులు స్పందించి తమ డబ్బులు తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరుతున్నారు.

ఆర్‌కె 'అబాకస్'తో గణిత సమస్యలకు చెక్



ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఆర్‌కె అబాకస్ విద్యతో గణిత సమస్యలకు చెక్ చెప్పవచ్చని సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. వేసవిలో సద్వినియోగం చేసుకుని గణిత సమస్యలకు చెక్ పెట్టేలా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు గోడపత్రికను ఆవిష్కరించారు. శుక్ర, శనివారాల్లో జరిగే సైనిక్ నవోదయ కాంపిటీషన్ ఎగ్జామ్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌కె విమలారెడ్డి పాల్గొన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఎంఆర్ పల్లి 9989500074, కేటీ రోడ్‌ఏ7386502450, బైరాగి పట్టెడ ఏ9000976246 ఆర్చి నందు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరాం బాబు ,అన్నమయ్య బీసీ జనరల్ సెక్రెటరీ అనగానే రెడ్డప్ప, అపస్మా నాయకులు వెంకటేష్ బాబు (కుమార్ హై స్కూల్), ఆర్కే అబాకస్ కోఆర్డినేటర్ సి మల్లారెడ్డి పాల్గొన్నారు.

పోటీ పరీక్షల శిక్షణకు ఉత్తమ కోచింగ్ సెంటర్ 'విశ్వం'

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్ : పోటీ పరీక్షల శిక్షణకు ఉత్తమ కోచింగ్ సెంటర్‌గా విశ్వం టాలెంట్ స్కూల్లో వేసవి శిక్షణా శిబిర సమాచార పత్రికను ఉపాధ్యాయ ఎంఎల్‌సి, అప్పుస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రామచంద్రారెడ్డి, విశ్వం విద్యాసంస్థల అదినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. గత33 సంవత్సరాలుగా జతీయ, రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకులు సాధిస్తున్న విశ్వం విద్యాసంస్థల్లో సైనిక్, మిలటరీ, నవోదయ, పాలిటెక్నిక్ పోటీ పరీక్షల్లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. వేసవి శిక్షణ తరగతులకు సంబందించి మరింత సమాచారం కొరకు 9399976999 / 8688888802 ఫోన్ నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

సమస్యలపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని పలు సమస్యలపై తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్‌కు గురువారం ప్రజలు వినతిపత్రం అందజేశారు. వచ్చిన ప్రతి అర్జీదారని పలకరించి అర్జీలోని సమస్యలను తెలుసుకుని పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తహశీల్దార్ తెలిపారు.

దుర్యోధన వధ

ప్రజాశక్తి- పలమనేరు: రూరల్ మండలంలోని టీ. వడ్డూరు గ్రామ పంచాయతీ ఆంజనేయస్వామి గుడి వద్ద జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా గురువారం జరిగిన దుర్యోధన వధ ఘట్టాన్ని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొని తిలకించారు.